రెండుమూడుసార్లు సేటుతో తగాదా పడ్డాడు భాగం ఇవ్వమని "ఏం! ఎందుకు అడక్కూడదు? దీపావళీ పండక్కి బోనస్సు అంటే ఇప్పుడు కాదన్నాడు పోనీ నా ఖాతాలో ఎంత బాకీఉందో లెఖ్ఖచూసి తీసివెయ్యండీ అంటే "తర్వాత చూద్దాంలే" అన్నాడు లాభం ఎక్కువ వచ్చిందికదా ఏదైనా భాగం ఇవ్వండి అంటే, ఇన్కంటాక్సు తనిఖీ కానివ్వండీ" అన్నాడు ఈ సంవత్సరం యాభైవేలు లాభంవస్తే లెఖ్ఖల్లో పదివేలుగా చూపించాడు

తర్వాత పనిఅయిపోయిందనే ధీమాతో 'త్వరలో కొత్తఫరం పెట్ట బోతున్నాం, అందులో మీకు తప్పక వాటా ఇస్తాం" అన్నాడు ఇక లాభంలేదు ఈ నౌకరీతో అనుభవంలేకపోగా ఆరోగ్యం చెడిపోయింది ఆరోజో రేపో, పేడో తేల్చుకోవాలని అనుకున్నాడు సోమసుందరం "నాసంగతి తేల్చండి లేకపోతే నేను పని చేయలేను" అని చెప్పాడు సేటుతో ఖండితంగా నెలకు అరవయి రూపాయల చొప్పున మీ జీతంపోగా వాడుకున్న సొమ్ము పదిహేనువందలయింది వడ్డీతో" అన్నాడు చందూలాల్ మార్వాడీ లో ఉన్న ఖాతాబుక్కు చూస్తూ సుందరానికి కాళ్లు వణికినయి కళ్లు చెమటలు పోసింది నరాలు తెంచుకుని నాలుగేళ్లు పనిచేశాడు సంతకాలుపెట్టాడు ఇనప్పెట్టెలకు కాపలాకాశాడు చివరకు తప్పుడు లెఖ్ఖలు గూడా తయారుచేశాడు ఇంత చేస్తే ఇంకా పదిహేనువందలు బాకీ పడ్డానా! అనుకున్నాడు సుందరం గుండెల్లోంచి దుఃఖం పొర్లుకొస్తూ ఉంది తనచుట్టూ మంటలు పెట్టినట్లయింది రేపటి నుండీ పనిలోకి రాను మీ కేమైనా చేయండి నాదగ్గర దమ్మిడీ కూడా లేదు" అన్నాడు సుందరం కండువా భుజాన వేసుకుంటూ సేటు తొణకలేదు సమాధానం చెప్పలేదు తొట్రుపడే కాళ్లతో ఇంటికి వచ్చాడు సోమసుందరం గడచిన కథంతా ఒక్కసారి మననంచేసుకున్నాడు పంచుకోని తాను కొట్లో పైకం వాడుకుంటున్న సంగతి భార్యకు తెలియదు తాను చెప్పలేదు ఏమనుకుంటుందో అని చివరకిలా పరిణమిస్తుందని ఎన్నడూ తలచలేదు ఎంత సేపు ఆలోచిస్తే మాత్రం ఏం ప్రయోజనం! ప్రొద్దున్నే లేచి ఏం చేయాలో తోచడంలా సోమసుందరానికి నిద్ర రావడం లేదు గడియారం వైపు చూచాడు పన్నెండు దాటింది పక్కలో బిడ్డను పడుకోబెట్టుకుని నిద్ర పోతూఉన్న మీనాక్షి ముఖం వైపు చూచాడు కండ్లవెంట నీళ్లు తిరిగినయి "అమాయకురాలు భర్తను ప్రేమించడం తప్ప మరేమీ అక్కర్లేదు" అంటూ చెదరిపోయిన ముంగురులపై చేయి వేశాడు కండ్లు మూతలు పడ్డాయి సుందరానికి కలతనిద్రలో కలగన్నాడు మార్వాడీ తన ఇంటిమీదికి వచ్చి బాకీ కోసం దౌర్జన్యం చేసినట్లు, తన ఇల్లు అమ్మకానికి బేరం పెట్టినట్లు చివరకు చందూలాల్ ఖరీదు చేసినట్లు; కొట్టుకు


ALL PRIZES FULLY GUARANTEED WINNERS LIST IN 27-2-52 ANDHRA PATRIKA ISSUE

ముగింపు తేది 14-2 1952 ఫలితములు 20 2-52 గెలుపులు 28-2-52

## కాంపిటీషను నెం. 5-A

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ఆన్సరుకు | రు | 2,500 |
| మూడు తప్పులవరకు | రు | 500 |
| ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి | రు | 200 |

How to win Fill up each dash with one apt letter

| | | |
|---|---|---|
| 1 | Young men find pleasure in | G A L— |
| 2 | —is bugbear to many a student | T E—T |
| 3 | A routine for all | —A L K |
| 4 | First thing for marriage | M A— |
| 5 | Such persons are often liked by girls | —I L D |
| 6 | Nobody likes to be— | S—Y |
| 7 | This makes a person more keen | L O— — |
| 8 | Good—is very attractive | —O S E |
| 9 | Men—continually to realise ideas | S E E— |
| 10 | Man who is known to be—has often few girls admirers | W E— |

ప్రవేశరుసుము ఎంట్రీ (కూపను) 1-కి ఎనిమిది అణాలు చొ॥న ఎన్ని ఎంట్రీలైనా తెల్లకాగితముమీద వ్రాసి పంపవచ్చును

## కాంపిటీషను నెం 5-B

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు. | 2,500 |
| మొదటి రెండువరుసలు కరెక్టుకు | రు | 500 |
| మొదటి ఒకవరుస కరెక్టుకు | రు | 200 |
| ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి | రు | 100 |

54

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరములో 6 నుండి 21 వరకు (9, 6, 18, 21, 20, 19, 7, 8, 15, 16, 12, 11, 10, 13, 17, 14) గల అంకెలను వాటి నిలువుగాగాని అడ్డముగాగాని మూలలుగాగాని ఎటుకూడినా మొత్తం 54 (యాభైనాల్గు) రావలెను ఒకసంఖ్య ఒకసారిమాత్రమే వాడవలెను

ప్రవేశరుసుము: చదరము 1కి ఎనిమిది అణాలచొప్పున ఎన్ని చదరములైనా తెల్లకాగితముపై వ్రాసి పంపవచ్చును

నిబంధనలు:— (కాంపిటీషను నెం 5-A కు 5-B కు) ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, క్రాస్ చేయని ఇండియన్ పోస్టల్ ఆర్డర్ల ద్వారాగాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని పంపవచ్చును మనియార్డరు రశీదు, లేక పోస్టల్ ఆర్డరు తప్పకుండా ఎంట్రీలతో (చదరములతో) పంపాలి ఎంట్రీ కాగితముపై మీపూర్తి పేరు, పూర్తి అడ్రసు విడివిడి అక్షరములతో వ్రాయవలెను అట్లులేని ఎంట్రీలు (చదరములు) మంజూరి కావు, ఎటువంటి జవాబు ఇయ్యబడదు సీలు ఆన్సరు, పూర్తి నిబంధనలు కావలసినవారు రెండణాలు అదనముగా పంపాలి ఫలితములు, సీలు ఆన్సరు ది 20-2-52 న పంపబడును ది 27-2-52 ఆంధ్రపత్రిక యందు సీలుఆన్సరు గెలిచిన వారి పేర్లు ప్రకటించబడును పోటీకి సంబంధించిన అన్ని విషయములలోను మా నిర్ణయమే ఖాయమైనది న్యాయబద్ధమైనది

నోబుల్ ట్రస్ట్ కో, సామల్కోట Noble Trust Co, Samalkot (Godavary Dist)

Key Solution of Competition No 3-A —

(1) FATE (2) MAD (3) WEALTH (4) GAME (5) RISE (6) BOOK (7) LIKE (8) FARM

కాంపిటీషను నెం 3-B సీలు ఆన్సరు — మొదటి వరుస 11, 16, 5, 6, రెండవవరుస: 7, 4, 17, 10; మూడోవరుస: 3, 8, 14, 18, నాల్గవ వరుస 12, 15, 2, 9 గెలుపొందిన వారిపేర్ల జాబితా కావలసినవారు నాలుగు అణాలు పంపండి

